వైఎస్సార్ సీపీకే మైనార్టీల మద్దతు

● రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మీర్జా సంషీర్ ఆలీ బేగ్



మీడియాతో మాట్లాడుతున్న రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మీర్జా సంషీర్ ఆలీ బేగ్

ఒంగోలు: మైనార్టీల సంక్షేమానికి, అభివృద్ధికి అండగా ఉంటున్న వైఎస్సార్ సీపీకే మైనార్టీల మద్దతు అని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ ఆలీ బేగ్ పేర్కొన్నారు. స్థానిక హజ్ కమిటీ డైరెక్టర్ బాషాతో కలిసి నగరంలో మంగళవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో మైనార్టీలకు అగ్రతాంబూలం దక్కిందన్నారు. నామినేటెడ్ పదవుల్లో 50శాతం పదవులు అట్టడుగు వర్గాల వారివే అన్నారు. మైనార్టీలకు 13 కార్పొరేషన్ చైర్మన్లు, నాలుగు ఎమ్మెల్సీలు ఇప్పటికే కేటాయించడంతో పాటు తాజాగా జరగనున్న ఎన్నికల్లో 7 ఎంఎల్ఏ స్థానాలను మైనార్టీలకు కేటాయించారన్నారు. మైనార్టీల జీవన ప్రమాణాల పెంపుకు, రాజకీయంగా ఉన్నత స్థాయిని కల్పించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఒక్క మన రాష్ట్రంలోనే జరుగుతున్నాయన్నారు. దీనికంతటికీ కారణం ముఖ్యమంత్రి జగనకు పేదలపై ఉన్న అభిమానం మాత్రమే అన్నారు. ఇంతటి భాగ్యాన్ని మాకు కల్పించిన వైఎస్సార్ సీపీకి కృతజ్ఞతలు తెలిపేందుకు ప్రతి ఒక్క మైనార్టీ ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఒంగోలు ఎమ్మెల్యే అభ్యర్థిగా బాలినేని శ్రీనివాసరెడ్డికి, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిలను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడం వల్లే నేడు వేలాది మంది మైనార్టీ యువత ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకుని జీవన ప్రమాణాలు పెంచుకున్నారనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ ఆలీ బేగ్ గుర్తు చేశారు.

సురేష్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి



టంగుటూరులో మాట్లాడుతున్న రేణమాల మాధవ మాదిగ

టంగుటూరు: మంత్రి, కొండపి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, ఎమ్మార్పీఎస్ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి రేణమాల మాధవ మాదిగ పిలుపునిచ్చారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ, బీజేపీలు మాదిగ జాతికి ఇచ్చిన హామీని నెరవేర్చక పోగా దాడులు చేశారన్నారు. ఉసురుపాటి బ్రహ్మయ్య నాయకత్వంలో మాదిగలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ సంక్షేమ రంగాల్లో న్యాయమైన వాటా కోసం పోరాటం చేస్తున్నామని చెప్పారు. ప్రకాశం జిల్లా అధ్యక్షుడు రావినూతల కోటి మాదిగ, టంగుటూరు అధ్యక్షుడు కొమ్ము రాజా మాదిగ, పందిటి అశోక్, వెంకటేష్, యోజేష్, మనోహర్, బాలాజీ, శాంసన్, నవీన్, జేమ్స్, వంశీ, బాలకోటయ్య పాల్గొన్నారు.

సీఎం జగనన్న పాలనలో పేదలకు మేలు



టంగుటూరులో ప్రచారం నిర్వహిస్తున్న అదిమూలపు ప్రిస్టి

టంగుటూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో పేదలకు మేలు జరిగిందని మంత్రి, కొండపి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ కూతురు అదిమూలపు ప్రిస్టి అన్నారు. టంగుటూరు అంబేడ్కర్ నగర్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ప్రచారం నిర్వహించారు. కొండపి నియోజకవర్గాన్ని అభివృద్ధికి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర రెడ్డి ఇద్దరికి ఒక్క అవకాశం ఇచ్చి ఫ్యాను గుర్తుపై తమ ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్ర ఎంబీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, దుగ్గిరాల పేర్రాజు, దేవరపల్లి మురళి, కసుకుర్తి నవీన్, తుల్లిబిల్లి క్రాంతి, యద్దు శ్రీదేవి, ఎం, కిరణ్, శివకృష్ణ, చంద్ర, రాజు, పెద్ద ఎత్తున యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించండి



ఓట్లు అభ్యర్థిస్తున్న మారెడ్డి అరుణ కుమారి

కొండపి (సింగరాయకొండ): ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని మళ్ళీ ముఖ్యమంత్రిగా చేయాలని జెడ్పీటీసీ మారెడ్డి అరుణ కుమారి అన్నారు. పెట్లూరులో మంగళవారం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఆదిమూలపు సురేష్, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలను గెలిపించాలని కోరారు. ఎంపీటీసీ కోటిరత్నం పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోనే సామాజిక సాధికారత

● వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ



జగనన్నకు తోడుగా మేము సిద్ధం కరపత్రం ఆవిష్కరిస్తున్న దద్దాల నారాయణ యాదవ్, ఇతర నేతలు

కనిగిరి రూరల్: బడుగు బలహీన వర్గాలను రాజ్యాధికారంలో భాగస్వాములను చేసింది సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డేనని కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. స్థానిక కార్యాలయంలో నాయీబ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం, జగనన్నకు తోడుగా మేమంతా సిద్ధం కరపత్రాలను మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం సాయికిరణ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే సామాజిక సాధికారత జరిగిందన్నారు. బీసీలను కేవలం ఓటు బ్యాంక్‌గా మాత్రమే వాడుకున్న నేత చంద్రబాబు అని ఘాటుగా విమర్శించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాల్లో రెండు సీట్లు సీఎం వైఎస్ జగన్ బీసీలకు కేటాయించారని చెప్పారు. చంద్రబాబు బీసీలను విస్మరించారని దుయ్యబట్టారు.

నాయీబ్రాహ్మణులకు సముచిత స్థానం

సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలోనే అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం దక్కిందని టీడీపీ బోర్డు మెంబర్, నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ యానాదయ్య అన్నారు. నాడు చంద్రబాబు నాయీబ్రాహ్మణులపై చులకనగా మాట్లాడారని గుర్తు చేశారన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి టీటీడీ పాలకమండలి బోర్డులో తనను సభ్యుడిగా నియమించి సముచిత స్థానం కల్పించారన్నారు. దేశంలోనే బీసీలకు అత్యంత ప్రాధాన్యత కల్పించి, చిన్న కులాల రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదుగుదలకు కృషి చేసిన నేత వైఎస్ జగన్ అన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో నాయి బ్రాహ్మణులంతా వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. పార్టీ డిప్యూటీ రీజినల్ కో ఆర్డినేటర్ టీజేఆర్ సుధాకర్ బాబు మాట్లాడుతూ చంద్రబాబుకు ఓటమి భయం పట్టుకొని విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. చంద్రబాబుకు మరోసారి ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతల చెరువు సత్యనారాయణరెడ్డి, పీడీసీసీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, పతకమూరి సాయి కిరణ్, చెరుకూరి రంగయ్య, గోలి వెంకటకృష్ణా, మొద్దూరి కొండయ్య, పెంటాల నరసింహులు, భీమ వరపు వెంకటేశ్వర్లు, కొచ్చేర్ల కృష్ణా, ద్రోణాదుల మధు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిక



దద్దాల నారాయణ యాదవ్ సమక్షంలో పార్టీలో చేరిన చౌడవరం గ్రామస్తులు



పార్టీలో చేరిన కె.అగ్రహారం గ్రామస్తులు

పామూరు: మండలంలోని తూర్పు కట్టకిందపల్లె, వగ్గంపల్లె గ్రామానికి చెందిన పలు టీడీపీ కుటుంబాల వారు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన సీరుకట్టు కొండలరావు, పెద్దిశెట్టి రవి, రెక్కల సాయి సతీష్‌రెడ్డితో పాటు పలువురికి పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్.చాంద్‌బాషాలు వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా దద్దాల నారాయణయాదవ్, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను గెలిపించి మరోమారు సీయంగా జగన్‌మోహన్‌రెడ్డిని చేసేందుకు కృషిచేస్తామన్నారు. గట్లా విజయభాస్కర్‌రెడ్డి, అంబటి కొండారెడ్డి, సీరుకట్టు ఎనివాసులు, బట్టరుశెట్టి ఆచార్యులు, గుడిమెట్ల వేణుగోపాల్, తవ్వా విద్యాసాగర్, రంగారెడ్డి, ఖాజావలి, నీలం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



వగ్గంపల్లెలో వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ నేతలు

21 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిక

కనిగిరి రూరల్: సీఎస్‌పురం మండలం విబైలు గ్రామానికి చెందిన 21 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరారు. ఆవుల ఏడుకొండలు ఆధ్వర్యంలో విబైలుకు చెందిన వారు వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి కనిగిరి పార్టీ అభ్యర్థి దద్దాల నారాయణ, ఇతర నేతలుకండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో నల్లి నరసింహులు, దొడ్డెల వెంగళరావు, సారి సుధాకర్, పఠాన్‌బాబు, బత్తుల గురుప్రసాద్, బత్తుల రామకృష్ణ, ఆవుల వెంకటేశ్వర్లు, రమేష్, వెంకటరమణ, చిన్నయ్య, చెన్నయ్య తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ మేకల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వెలిగండ్ల: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేసిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణయాదవ్ అన్నారు. మండలంలోని చౌడవరం, కె.అగ్రహారంలో టీడీపీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిని ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణయాదవ్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. చౌడవరం సర్పంచ్ ఎలికె నరేంద్ర ఆధ్వర్యంలో జోగిపర్తి మీరావలి, మేముల కోట మస్తాన్, కారుమంచి బాష, కునకుంట్ల మాల్యాద్రి టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. అగ్రహారానికి చెందిన అంగిరేకుల వెంకటేశ్వర్లు, అంగిరేకుల పాపారావు, గండ్లూరి చెన్నయ్యలు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ రామన తిరుపతిరెడ్డి, మండల కన్వీనర్ గుజ్జుల వెంకటరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పొల్లా సుబ్రహ్మణ్యం, వైఎస్సార్ సీపీ నాయకులు వై నాగూర్ యాదవ్, యెలికె రమణయ్య, చౌడవరం సర్పంచ్ యెలికె నరేంద్ర, మారం వెంకటేశ్వరరెడ్డి, సైకం ఏడుకొండలురెడ్డి పాల్గొన్నారు.



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దద్దాల, ఇతర నేతలు



తూర్పు కట్టకిందపల్లెలో కండువాలు కప్పి వైఎస్సార్ సీపీలో చేర్చుకుంటున్న నేతలు

సంక్షేమ పథకాలు వైఎస్సార్ సీపీకే సాధ్యం

● ఎన్నికల ప్రచారంలో మంత్రి మేరుగు నాగార్జున



ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి మేరుగు నాగార్జున

సంతనూతలపాడు(చీమకుర్తి): వైఎస్సార్ సీపీ మళ్లీ అధికారంలోకి వస్తేనే సంక్షేమ పథకాలు అందుతాయని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, సంతనూతలపాడు ఎమ్మెల్యే అభ్యర్థి మేరుగు నాగార్జున అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని మంగమూరు, గుమ్మనంపాడు, ఎనికపాడు, బొడ్డువారిపాలెం, తక్కెళ్లపాడు, చిలకపాడు, మద్దూలూరు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల వైఎస్సార్ సీపీ పాలనలో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పథకాలు అమలు చేశారన్నారు. చంద్రబాబు మరోసారి మోసపూరిత వాగ్దానాలతో ముందుకు వస్తున్నారని, ఆ వాగ్దానాలను ఎవ్వరూ నమ్మవద్దన్నారు. జగనన్న ఇచ్చిన హామీల్లో 99 శాతం హామీలు అమలు చేశారని కొనియాడారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి నన్ను, ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్‌ను గెలిపించాలని కోరారు. తొలుత మంగమూరు నాయకుడు అబ్బూరి శంకరరావు ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. అనంతరం గుమ్మలంపాడులో పర్యటించారు. సొసైటీ అధ్యక్షుడు బొక్కిసం శివరామయ్య ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా జనసేన నుంచి 10 మంది మంత్రి సమక్షంలో పార్టీలో చేరారు. మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, జెడ్పీటీసీ దుంపా రమణమ్మ, ఎంపీపీ విజయ, అబ్బూరి శంకర్రావు, సొసైటీ ప్రెసిడెంట్ దుంపా యలమందారెడ్డి, సీనియర్ నాయకులు బొల్లినేని కృష్ణయ్య, బొక్కిసం శివరామయ్య, తలారి కోటయ్య, సర్పంచ్ తలారి వెంకట్రావు, సర్పంచ్ ఆలూరు సుశీల, మద్దులూరు సర్పంచ్ శైలజ, అమరనాథ్ పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ల కొనుగోలు.. ప్రభుత్వ ఉద్యోగిపై కేసు నమోదు

దర్శి: పోస్టల్ బ్యాలెట్లు కొనుగోలు చేసి యూపీఐ ద్వారా నగదు బదిలీ చేసిన వ్యవహారంలో దర్శి పోలీస్‌స్టేషన్‌లో ఉపాధ్యాయుడు పాణ్యం గోవిందయ్యపై కేసు నమోదు చేశారు. ఎస్సై సుమన్ తెలిపిన వివరాల మేరకు ఫ్లయింగ్ స్క్వాడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇద్దరు వ్యక్తులు ప్రభుత్వ ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ ఓట్లను పార్టీలకు అనుకూలంగా వేయించేందుకు యూపీఐ ద్వారా వారి ఖాతాలకు రూ.5 వేల చొప్పున బదిలీ చేశారు. గుత్తా నారాయణ అనే వ్యక్తి ప్రభుత్వ ఉద్యోగుల ఫోన్ నంబర్లు సేకరించి గోవిందయ్యకు ఇచ్చి యూపీఐ ద్వారా రూ.20 వేలు బదిలీ చేశారు. అతను నలుగురికి రూ.5 వేల చొప్పున బదిలీ చేశారు. అలాగే కృష్ణారెడ్డి అనే వ్యక్తి పేరిరెడ్డికి యుపీఐ ద్వారా రూ.55 వేలు ఆరుగురికి రూ.5 వేల చొప్పున బదిలీ చేశారు. పోలింగ్ ప్రక్రియలో పాల్గొనే ప్రభుత్వ ఉద్యోగులకు డబ్బులు వేయడం, ఉద్యోగులు నగదు తీసుకోవడం చట్టరీత్యా నేరం. కేసును సమగ్రంగా దర్యాప్తు చేసి ఎవరైనా ఉద్యోగుల ప్రమేయం ఉంటే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు.

85 మందికి వైద్య పరీక్షలు



వెంకటాయపాలెంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న మాదాసి వెంకయ్య

టంగుటూరు: వెంకటాయపాలెంలో స్ఫూర్తి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ గౌరవ సలహాదారులు, ఆదాయపన్ను శాఖ అసిస్టెంట్ కమిషనర్ బొడ్డు వెంకటేశ్వరరావు సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. డాక్టర్ మాదాసి వెంకయ్య 85 మందికి చర్మ, కంటి, ఈసీజీ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.



అభివృద్ధిని పరిచయం చేసి చూపిస్తా



వర్థినేనివారిపాలెంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న మంత్రి సురేష్

జరుగుమల్లి (సింగరాయకొండ): ఒక్క అవకాశం ఇస్తే మండలంలో అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపిస్తానని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. జరుగుమల్లి మండలంలో మంగళవారం రాత్రి వర్థినేనివారిపాలెం, అక్కచెరువుపాలెం, వావిలేటిపాడు, ఎడ్లూరుపాడు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో పరిపాలన సౌలభ్యం కోసం గ్రామ సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, మిల్క్ సెంటర్, హెల్త్ సెంటర్లు నిర్మించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల విద్యాప్రమాణాలు పెరిగాయని వివరించారు. తాను కొండపి ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, వీధిలైట్లు, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశానని, లక్షలాది రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశానని వివరించారు. పాలేరు, ముస్సి నదులపై చెక్‌డ్యాం నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆరు గ్యారంటీలు అంటూ అమలు చేయటానికి వీలుకాని పథకాలను ప్రకటిస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని వారి మాయలకు లోనుకావద్దని హితవు పలికారు. ముందుగా మంత్రి సురేష్‌కు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు. పార్టీ మండల అధ్యక్షుడు బత్తిన మదనమనోహర్‌రావు, గాలిశ్రీను, చుండి శ్రీను, చుండి సురేష్, రావి శ్రీనివాసరావు, పాలేటి రవి, సర్పంచ్ పాలేటి వెంకటరత్నం, ఎంపీటీసీ బత్తిన నాగలక్ష్మి పాల్గొన్నారు.

సంక్షేమ సారథికి అండగా నిలుద్దాం



వెంగనగుంటలో ప్రచారం చేస్తున్న కదరి పార్థసారథి

సీఎస్‌పురం(పామూరు): పేదల పక్షపాతి, అభివృద్ధి, సంక్షేమ సారథి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరోమారు సీఎం చేసుకునేందుకు కృషి చేద్దామని కేబీఆర్ విద్యాసంస్థల డైరెక్టర్ కదిరి పార్థసారది, దద్దాల సోదరిలు వరకుమారి, వరలక్ష్మి, శ్రీదేవి, పుష్పలు అన్నారు. సీఎస్‌పురంతో పాటు మండలంలోని వెంగనగుంటలో మంగళవారం సాయంత్ర ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా దద్దాల నారాయణయాదవ్, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, జేసీఎస్ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, మైనారిటీసెల్ రాష్ట్రకార్యదర్శి షేక్.బుజ్జి, నారాయణ స్వామి ఆలయ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, టీయూసీ అధ్యక్షుడు మేకల బాలుయాదవ్, ఏఎంసీ డైరెక్టర్ కత్తులపల్లి రమణారెడ్డి, తోట అశోక్, పులి మాల్యాద్రిరెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు బొర్రాజు రమణయ్య, సోడా సుధాకర్, ఇండ్లా బాలయ్య, మన్నేపల్లి రవి, పులి చంద్రశేఖర్, ఆలా రామసుబ్బయ్యయాదవ్, షేక్.ఖాజా, మిరియం వెంకటేశ్వర్లు, జిలకర నారాయణమూర్తి, షేక్.ఖాదర్‌బాషా, సంగిశెట్టి వాసు, ఫకృద్దీన్, పలవురు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పొగాకు సరాసరి ధర రూ. 263.18

కొండపి (సింగరాయకొండ): స్థానిక పొగాకు వేలం కేంద్రంలో మంగళవారం నిర్వహించిన వేలంలో పొగాకు సరాసరి ధర రూ. 263.18 పలికిందని వేలం నిర్వహణాధికారి జి. సునీల్ కుమార్ తెలిపారు. వ్యాపారులు నేతివారిపాలెం, రామచంద్రాపురం గ్రామాలకు చెందిన రైతులు 1126 బేళ్ళను తీసుకొని రాగా 1064 బేళ్ళు కొనుగోలయ్యాయి. వ్యాపారులు వివిధ కారణాలతో 62 బేళ్ళను తిరస్కరించారు. గరిష్ట ధర రూ. 299, కనిష్ట ధర రూ. 205, సరాసరి ధర రూ. 263.18 పలికింది. వేలంలో 23 మంది వ్యాపారులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన మంత్రి సురేష్



పోలింగ్ కేంద్రాన్ని సందర్శిస్తున్న మంత్రి సురేష్

కొండపి(సింగరాయకొండ): నియోజకవర్గ కేంద్రం కొండపి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కొండపి నియోజకవర్గ అభ్యర్థి ఆదిమూలపు సురేష్ మంగళవారం సందర్శించారు. పోలింగ్ జరుగుతున్న తీరును, పోలింగ్ శాతం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి



సింగరాయకొండ: ఎన్నికల ప్రచారంలో మంత్రి సురేష్ కుమార్తె క్రిస్టి

సింగరాయకొండ: మండలంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేసి అన్ని గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దుతామని మంత్రి సురేష్ కుమార్తె క్రిస్టి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బాలయోగినగర్‌లో శుక్రవారం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ గెలుపుకోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండలంలో వీధిలైట్లు, తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని, పంచాయతీని మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తామని, పాకల బీచ్‌ను పర్యాటకానికి అనుకూలంగా తీర్చిదిద్దుతామన్నారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామన్నారు. పార్టీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి, ల్యాబ్ ప్రసాద్, చుక్కా కిరణ్‌కుమార్, అశోక్, సాయివేణు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి



పామూరు అంకాళమ్మవీధిలో అవగాహన కల్పిస్తున్న ఎస్సై

పామూరు: ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ అధికారులకు సహకరించాలని, ఎవరైనా ఎన్నికల వేళ అలజడులకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఎం సైదుబాబు అన్నారు. మండల కేంద్రమైన పామూరులోని ప్రధాన వీధుల్లో మంగళవారం కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా అంకాళమ్మవీధిలో ప్రజలతో ఎస్సై మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ఎన్నికల కమిషన్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందన్నారు. ఇప్పటికే సమస్యాత్మక గ్రామాలపై దృష్టి సారించినట్లు, దీనికోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ బలగాల ఇన్‌స్పెక్టర్ యాదవ్, సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతో మైనారిటీల సంక్షేమం



సింగరాయకొండ: ముస్లిం నాయకులతో మాట్లాడుతున్న డాక్టర్ షంషేర్ అలీ బేగ్

సింగరాయకొండ: రాష్ట్ర అభివృద్ధికి, మైనారిటీల సంక్షేమం కోసం కృషి చేస్తున్న వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు వచ్చే ఎన్నికల్లో పట్టం కట్టాలని రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ ఎం. షంషేర్ అలీబేగ్ ముస్లిం సోదరులకు విజ్ఞప్తి చేశారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో కొండపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ ఎన్నికల ప్రచారంలో ప్రసంగించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో నామినేటెడ్ పదవుల్లో 50 శాతం అట్టడుగు వర్గాలకు కేటాయించారన్నారు. ముఖ్యంగా మైనారిటీలకు 13 కార్పొరేషన్ చైర్మన్లు, నాలుగు ఎమ్మెల్సీ పదవులు, ఈ ఎన్నికల్లో 7 ఎమ్మెల్యే టికెట్లను మైనారిటీలకు కేటాయించారని కొనియాడారు. వారి జీవన ప్రమాణాలను పెంపొందించేందుకు, రాజకీయంగా అభివృద్ధి చేస్తున్న ఘనత జగనన్నకే దక్కిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే జరుగుతున్నాయని, రాబోయే రోజుల్లో సంక్షేమ పథకాలు పేదలకు అందాలంటే మరల జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఇప్పటివరకు ఏ రాజకీయ పార్టీ అయినా మైనారిటీలను ఓటు బ్యాంకుగా చూశాయని మొట్టమొదటిసారిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అందించి మైనారిటీలను ఆర్థికంగా అభివృద్ధి చేయటానికి కృషి చేస్తున్నారని కొనియాడారు. వైఎస్సార్ 4 శాతం రిజర్వేషన్లను మైనారిటీలకు కల్పించడం వల్లే ఈరోజు రాష్ట్రంలో వేలాదిగా ముస్లింలు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించటమే కాక, ఉన్నత స్థానాల్లో నిలదొక్కుకున్నారని కొనియాడారు. షేక్ పటేల్, పఠాన్ రియాజ్, షేక్ సుల్తాన్, షేక్ సలీం, షేక్ నియాజ్, ఆబిద్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి జగనన్న కృషి

● రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి సురేష్



కరపత్రికను ఆవిష్కరిస్తున్న మంత్రి సురేష్

సింగరాయకొండ: గత ప్రభుత్వాలు చేయని విధంగా నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేసిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. మండల కేంద్రంలోని మంత్రి సురేష్ క్యాంపు కార్యాలయంలో వద్ద మంగళవారం జరిగిన కార్యక్రమంలో మంత్రి సురేష్ మాట్లాడారు. కుల వృత్తి చేసుకునే నాయీ బ్రాహ్మణులకు సంవత్సరానికి 10 వేల రూపాయల చొప్పున 50 వేల దుకాణదారులకు 200 కోట్ల రూపాయలు ఆర్థిక సహకారం అందించారని గుర్తు చేశారు. సెలూన్ షాపులకు 150 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్న ఘనత జగనన్నదే అన్నారు. గతంలో చంద్రబాబు ఉచిత విద్యుత్ హామీ ఇచ్చి విస్మరించారన్నారు. దేవాలయాల్లో పాలక వర్గ సభ్యులుగా అవకాశం కల్పించారని తెలిపారు. నాయీ బ్రాహ్మణులకు వివిధ హోదాల్లో పదవులు ఇచ్చారని, ప్రజాప్రతినిధులుగా నియమించారని వివరించారు. నాయీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో మంత్రి సురేష్ చేతుల మీదుగా జగనన్నకు తోడుగా మేమంతా సిద్ధం కరపత్రికను ఆవిష్కరించారు. సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి అద్దంకి వెంకట నరేష్, నాదెండ్ల శ్రీనివాసరావు, నాదెండ్ల మాల్యాద్రి, కె. శ్రీను, పాకల శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంట్లో సంక్షేమ కాంతులు



వేములపాడులో ఎన్నికల ప్రచారంలో నేతలు



పామూరు ఎస్సీకాలనీలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ, సర్పంచ్



పీసీపల్లి: ప్రచారంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు



1వ వార్డు ప్రచారంలో మున్సిపల్ చైర్మన్ గఫార్, కౌన్సిలర్ ప్రశాంతి, ఏఎంసీ మాజీ చైర్మన్ సరితారెడ్డి

హనుమంతునిపాడు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంట్లో సంక్షేమ కాంతులు విరజిల్లుతున్నాయని ఎంపీపీ గాయం సావిత్రి, అభ్యర్థి దద్దాలనారాయణ యాదవ్ సతీమణి మంజు భార్గవి అన్నారు. మండలంలోని వేములపాడు, కొండారెడ్డిపల్లి, దొడ్డిచింతల, సీతారాంపురం గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా దద్దాల నారాయణ, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిలను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం ఈశ్వరమ్మ, యూత్ అధ్యక్షుడు భవనం క్రిష్టారెడ్డి, మండల రైతు సంఘ అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, వైస్ ఎంపీపీ రుద్ర పాటిశోభ, మహిళా సంఘ అధ్యక్షురాలు కస్తాలబేబి, సర్పంచ్ సంఘ అధ్యక్షులు ఎస్.మధుసూదన్‌రెడ్డి, ఆదినారయణరెడ్డి, గృహ సారథుల కన్వీనర్ మద్ది తిరుపతయ్య, వైస్ ఎంపీపీ బెంజి, ఆర్యవైశ్య నాయకులు చెక్కా రాము తదితరులు పాల్గొన్నారు.

పామూరు: పేదల సంక్షేమం కోసం ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి మరోమారు సీయం జగన్‌మోహన్‌రెడ్డికి పట్టం కట్టాలని ఎంపీపీ గంగసాని లక్ష్మి, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్‌లు అన్నారు. మండల కేంద్రమైన పామూరు అంకాళమ్మవీధి, ఎస్సీకాలనీలో మంగళవారం సాయంత్రం ఇంటింటా ప్రచారం నిర్వహించి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న పథకాలు వివరించారు. . సర్పంచ్ ఎ.రాగమ్మ, ఓగూరి ఏడుకొండలు, వి.బాలబ్రహ్మాచారి, దేవెండ్ల గురుస్వామి, మధు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు

కనిగిరి రూరల్: సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం పట్టణంలోని అన్ని వార్డుల్లో వైఎస్సార్ సీపీ శ్రేణులు ముమ్మరం ప్రచారం చేపట్టారు. స్థానిక 1వ వార్డులోని బొగ్గుల గొంది కాలనీ కౌన్సిలర్ రామనబోయిన ప్రశాంతి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ సీహెచ్ సాల్మన్‌రాజు, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆర్ మాణిక్యరావు, కౌన్సిలర్లు వేల్పుల వెంకటేశ్వర్లు, పెన్నా ఏడుకొండలు, నక్కా రామకృష్ణా, దేవరాజ్, పోతిరెడ్డి రాజా, తమ్మినేని సుజాత, జాస్మిన్, దాసరి మురళీ, శ్రీ రాం సతీష్, సయ్యద్ రిజ్వానా ఖాలక్, దేవకి సత్యావతి, పులి విజయలక్ష్మీ, దేవకి రాజీవ్, ఎస్‌కే కరీముస్ ఖాశింసా, పసుపులేటి దీప, ఎస్‌కే ఖాజా, చింతం శ్రీను, అబ్రహాంలింకన్, వాసవీ సత్ర సముదాయాల జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, పార్టీ రాష్ట్ర, జిల్లా కార్యదర్శులు బసిరెడ్డి పిచ్చిరెడ్డి, సిరుప గోవర్ధన్‌రెడ్డి, జిలాని, ఫయాజ్, రామనబోయిన శ్రీను, ఎస్‌కే రహీం బాష, ఎస్‌కే ఖాశింసా, కంటు గురవయ్య, షాహిద్, మన్సూర్, ఈర్ల శ్రీను, ఎస్‌కే ఖాజా, పుట్టా రమేష్, ప్యారీజాన్, నాగమణి, చిన్న రసూల్, పొలిచర్ల పాచ్చు తదితరులు పాల్గొన్నారు.

పీసీపల్లి: ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని గోపవరపువారిపల్లి, ముద్దపాడు గ్రామాల్లో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి, ఎంపీపీ అత్యాల జపన్య, సర్పంచ్ మూలె రాజశేఖర్‌రెడ్డి, మూలె నారాయణరెడ్డి, తిరుపతయ్య, గోపాల్, నాగిరెడ్డి, మూలె సిద్ధారెడ్డి, బుద్ధారెడ్డి, మూలె బుజ్జిరెడ్డి, చెన్నయ్య, లోమడ తిరుపతిరావు, రామకృష్ణ, రమణారెడ్డి, ఫణీంద్రరెడ్డి, బసవయ్య, మూలె కొండారెడ్డి ఉన్నారు.

1144 పొగాకు బేళ్లు కొనుగోలు

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రం పరిధిలో మంగళవారం జరిగిన వేలంలో 1144 పొగాకు బేళ్లు కొనుగోలు జరిగాయి. తూర్పునాయుడుపాలెం , కాకుటూరివారిపాలెం గ్రామాలకు చెందిన రైతులు 1222 బేళ్ళను వేలానికి తీసుకురాగా వాటిలో 1144 కొనుగోలు జరగగా, 78 పొగాకు బేళ్లు తిరస్కరణ జరిగాయి. గరిష్ఠ ధర రూ. 299 కాగా, కనిష్ఠ ధర రూ. 205 పలకగా, సరాసరి రూ. 250. 85 ధర పలికింది. ఈ వేలంలో మొత్తం 36 మంది వ్యాపారులు పాల్గొన్నారని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

వైఎస్సార్ సీపీ జెండా ఎగరాలి



పాకలలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బత్తుల సుప్రజ

సింగరాయకొండ: నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగిరేలా ప్రజలు సహకరించాలని ఏపీఎస్ ఆర్టీసీ నెల్లూరు జోన్ చైర్మన్ బత్తుల సుప్రజ అన్నారు. మండలంలోని పాకల పంచాయతీ కొత్త ఊరు, రాజీవ్‌కాలనీలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మండలాభివృద్ధి జరగాలంటే కొండపి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆర్టీసీ నెల్లూరు జోన్ చైర్మన్ బత్తుల సుప్రజ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించడం వలన కలిగే ప్రయోజనాన్ని ప్రజలకు వివరిస్తూ ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాకలలో జగనన్న ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించి రాబోయే ప్రభుత్వంలో తాము చేయబోయే అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ, ఓటు వేయమని అభ్యర్థిస్తూ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఎంపీటీసీలు గోళ్లమూడి అశోక్‌కుమార్ రెడ్డి, ఏపూరి శ్రీనివాసులు, కోడూరి అంకయ్య, ఉప సర్పంచ్ బల్లెల ప్రభాకరరెడ్డి, కేశవరపు కృష్ణారెడ్డి, పిచ్చిరెడ్డి, వాయిల శ్రీను, వాయిల పున్నయ్య, కాలేషా, షేక్ పర్వీన్, బుర్ల భాస్కరరెడ్డి, బల్లెకూర సుబ్బారావు, పాలెపు మాధవరావు, రాఘవులు, తిరుపాలు, ఈతముక్కల మాధవరావు, ప్రళయకావేరి చంద్ర పాల్గొన్నారు.

